# బాంధవ్యం

శాంతిప్రభాకర్

రెండు సంవత్సరాల నుంచీ రాజయ్య వ్యవసాయం వెనక్కి వెళ్లింది. రాజయ్యది రెండు ఎకరాల సేద్యం. వరి పండిస్తాడు. వర్షాధారభూమి. వర్షం మీదే ఆధారపడతాడు. వర్షకాలం పంట బాగానే రావచ్చు. కాని వేసవి కాలం పంట అంతా దిగుడు బావిలో ఉండే నీటి మీదే ఆధారపడి వుంటుంది. ఏమైనా రెండు-మూడు సంవత్సరాల నుంచి నష్టమే. బ్యాంకులోనూ, బయటా అప్పులు పేరుకుపోతున్నాయ్. రోజులు గడవడమే కష్టంగా వున్నది.

రాజయ్యకు తాతతండ్రుల వద్ద నుంచి వచ్చినది ఆ కాస్త పొలం, ఒక రెండెద్దుల బండి, ఐదు, ఆరు సంవత్సరాల క్రితం ఒక జత కోడెదూడల్ని కొనుక్కోగలిగాడు. పొలం గట్టు మీదే చిన్న పూరి పాకలో ఉంటాడు. భార్య రత్నం. రాజయ్యంటే రత్నానికి ప్రాణం. రత్నం అంటే రాజయ్యకు ప్రాణం కంటె ఎక్కువ.

000

ఈ సంవత్సరం కూడా పంట చేతికి రాలేదు. ఫిబ్రవరి నెల. మధ్యాహ్నం ఎండ మండిపోతోంది.

రత్నం బావిలోకి తొంగి చూసింది. నీళ్లు ఎక్కడో పాతాళంలో ఉన్నాయి. "బోరు వేయిద్దామంటే మదుపెక్కడిది? ఇప్పటికే తలకు మించిన అప్పులు. పంట ఋణం బ్యాంకులోది తీరలేదు. షావుకారు దగ్గర గత పంటకు తీసుకొన్న ఎరువుల తాలూకు బాకీ ఇంకా అట్లాగే వుంది. ఈ పంటైనా దక్కుతుందో లేదో! ఆయిల్ ఇంజనుతో నీళ్లు పెడుతున్నాడు రాజయ్య ఉత్త అమాయకుడు. ఎలా బతుకుతాడో..." రత్నం మనసులోనే అనుకొంది.

000

సాయంకాలం గడిచిపోయింది. ఎలాగో, చేనుగట్టు మీద



మంచం వేసుకొని పడుకున్నాడు రాజయ్య. అతని పక్కనే కూర్చొంది రత్నం.

"మధ్యాహ్నం కూడా ఏమీ తినలే. ఈ కాస్త గంజి తాగు. కొద్ది నీరసం తగ్గుతుంది."

"మరి నీకు?"

"నాకూ ఉంది ఇదిగో..." గిన్నెలో వున్న గంజి చూపింది రత్నం.

"ఎద్దులకి... గడ్డి...?"

"మునసబు గారి నడిగి కొద్దిగా పచ్చగడ్డి కోసుకొచ్చాను, గడ్డివాము నుంచి ఎండుగడ్డి ఒక మోపు తీశా. అవే వాటికి. చిట్టూ, తవుడూ–ఇంకేమీ లేవు కదా! గోలెంలో నీళ్లూ. మనతో పాటు అవీ పస్తులే."

రాజయ్య ఏమీ మాట్లాడలేదు. పదినిముషాలు నిశ్శబ్దం.

రత్నానికి భయం వేసింది. "ఏంటి? ఏం మాట్లాడవు? నాకేదో భయంగా ఉంది నిన్ను చూస్తుంటే" రత్నం గొంతు దుఃఖంతో పూడుకుపోయింది.

"పిచ్చిదానా! ఈ మాత్రానికేనా? ఒక ఆరు నెలలు మనవి కాపనుకుంటే అంతా చక్కబడుతుంది."

రత్నం, రాజయ్య గుండె మీద తల పెట్టి వెక్కివెక్కి ఏడిచింది. ఆమె కనుల నుండి ప్రవహించిన కన్నీటిలో రాజయ్య తడిసిపోయాడు. ఒక గంట పోయిన తరువాత అట్లాగే నిద్రలోకి జారిపోయింది రత్నం.

**000**

ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధం-
ఎపి కెఎఫ్ (అమెరికా) కలిసి నిర్వహించిన దీపావళి కథల పోటీలో
సాధారణప్రచురణకు స్వీకరించిన కథ

ఉన్న కాస్త, నేలా, బండి, ఎద్దులూ, అమ్మేస్తే బాకీలు తీరిపోతాయి. ఇంక ఆ వూళ్లో వాళ్లకి పని ఏమీ ఉండదు. ఊరిలో సంబంధం తెగిపోతుంది. కాని పుట్టిపెరిగిన ఊరు, తాత తండ్రుల నుండి వస్తున్న ఆ కాస్త నేల, స్వంత పిల్లల కంటె ఎక్కువగా చూసుకొంటున్న కాడెద్దులు లేకుండా తమ జీవితం ఏంటి? ఆ విషయమే అన్నాడు రాజయ్య రత్నంతో.

"మరి రోజు గడవడం ఎలా?" రత్నం ప్రశ్నించింది.

రాజయ్య రెండు నిమిషాలు మౌనం వహించాడు. "రత్నం, నేను రేపు బయలుదేరి పట్నం వెళ్లిపోతాను. మునసబుగారు ఎపార్ట్‌మెంట్స్ కట్టిస్తున్నారు. అక్కడ మేస్త్రీగా చేరతాను. నెలకు మూడు వేలు ఇస్తారు. నా ఖర్చులు పోగా కాస్తో కూస్తో మిగులుతుంది. ఒక మూడు నెలల తర్వాత వచ్చేస్తాగా. ఈ లోగా ఈ పంట నీ చేతికి అందుతుంది. నువ్వు సేద్యం చూసుకోగలవు కదా!"

"అదేంటయ్యా అలాగంటావు. నేనూ రైతుబిడ్డనే కదా'... కానీ..."

"నాకు ఏమీ అడ్డం చెప్పకు రత్నం. నువ్వు ఇక్కడ జాగ్రత్తగా ఉండు. నేను నెలకో సారి వస్తాను. నీకు డబ్బులు పంపిస్తూ వుంటా. మునసబుగారు ఒక వెయ్యి రూపాయలు ముందరగా ఇచ్చారు. ఇది నీ దగ్గర ఉండనియ్యి. సాయంకాలమే నా ప్రయాణం..." రాజయ్య ఏదో చెప్పుకుపోతున్నాడు.

రత్నం నిర్ఘాంతపోయింది, రాజయ్య అకస్మాత్తుగా తీసుకున్న నిర్ణయానికి. ఆ సాయంకాలమే రాజయ్య చిన్న చేతి సంచితో బస్సెక్కాడు పట్నానికి. ఇంటి నుండి బయలుదేరే ముందర రామలక్ష్మణుల దగ్గరకు వెళ్లి, ఒక పది నిముషాలు వాటితో ఏదో మాట్లాడుతూ, వాటిని తన చేతితో నిమురుతూనే ఉన్నాడు. ఆ ఎద్దులు రాజయ్యకు ప్రాణం కంటె ఎక్కువ. ఆ విషయం రత్నానికే కాదు, ఆ గ్రామంలో అందరికీ తెలుసు.

**000**

లేగదూడలుగా రామలక్ష్మణులు రాజయ్య వద్దకు చేరాయి. రాజయ్యే వాటికి రాముడు, లక్ష్మణుడు అని పేర్లు పెట్టుకున్నాడు. ఒంగోలు జాతివి. అవి ఇంటికి వచ్చిన సంవత్సరమే రాజయ్యకు పెళ్లి కూడా అయింది. రత్నం ఇంటికి వచ్చింది. వాటి ఆలనాపాలనా తను వచ్చిన రోజు నుంచీ రత్నమే చూసుకొంటుంది. లేగదూడలు కోడెదూడలయ్యాయి, కోడెలు కాడెద్దు లయ్యాయి. జొన్నలు, రాగులు, పచ్చగడ్డి, ఎండుగడ్డి, ఉలవలూ, ఒకటేమిటి –అన్నీ స్వయంగా తనే చేసుకొంటుంది, రాజయ్యకు ఏ బెంగా లేకుండా.

రామకృష్ణులు ఆ జిల్లాలోనే సాటిలేని ఎద్దుల జంటగా పేరు పొందాయి. ఎక్కడ ఎడ్ల పందేలు జరిగినా మొదటి బహుమతి వాటికే వస్తుంది. ఇరవై టన్నుల బరువున ఒకూడా పదిహేను నిమిషాలలో వెయ్యి గజాలు లాక్కుంటూ పరుగెడతాయి. తను యజమానికి కీర్తితో పాటు, డబ్బు కూడా ఆర్జించిపెట్టాయి, ఒకటి –రెండు సార్లు. అందుకే అవి అంటే రాజయ్యకు ప్రాణం. ఆ విషయం రత్నానికి కూడా బాగా తెలుసు.

ఒక సాయంకాలం. రాజయ్య గ్రామం వదిలి వెళ్లి పదిహేను రోజులు దాటింది. రత్నం, రామలక్ష్మణులకు లేపచ్చిక అందిస్తోంది. అవి కూడా ఆమె చేతుల లోంచి పచ్చిక తీసుకొంటూ, ఆమె చేతులను ప్రేమతో స్పృశిస్తున్నాయ్. అవి ఆప్యాయతకూ, అనురాగానికి ప్రతీకలు. వాటి మిసమిసలాడుతున్న తెల్లని శరీరఛాయ పౌర్ణమి నాటి వెన్నెలతో పోటీ పడుతూంది. ఎత్తైన మూపురం దగ్గర నుంచి మెడ కింద వరకు గోధుమ రంగు. చెక్కినట్టున్న కొమ్ములు, చక్కని చెవులు, కన్నుల కింద నల్లని రంగు, కోల మొహం. ఊరిలో రమణీయంగా మలచినట్లున్న శరీరభాగాలు. చూసేందుకు రెండు కళ్లూ చాలడం లేదు రత్నానికి. "ఇవి నా ముద్దు బిడ్డలు" అనుకొంది రత్నం, పైకి ఉబుతున్న సంతోషాన్ని ఆపుకొంటూ.

ఇంతలో "అక్కా!" అని పిలుస్తూ పరుగెత్తుకొని వచ్చాడు రత్నం తమ్ముడు ఏడుకొండలు.

"ఏంట్రా కొండా?"

"అక్కా, రెండు నెలల్లో అంటే సంక్రాంతి పండగల్లో విజయవాడలో ఎడ్లపందేలట. గెలిచిన జతకు మొదటి బహుమతి పాతిక వేలట. మన ఎద్దులను పోటీకి తీసుకెళతామా!"

రత్నం ఆశ్చర్యపోయింది. "పాతిక వేలా?"

"అవునక్కా! పాతిక వేలు, వెండి పతకం. రెండు నెలల తరువాత కదా! మన రాముడిని, లక్ష్మణుడిని బాగా చూసుకొంటే తప్పక గెలుస్తాం. వీటి ముందు ఏదైనా దిగదుడుపే. వీటికి తిరుగేంటి?" కొండలు ఆయాసపడుతూ చెప్పుకుపోతున్నాడు.

"మీ బావ లేడుగా? వీటిని తయారు చేసేందుకు..."

"నువ్వు చాలవేంటి అక్కా? అసలు ఇవి నీ మాటే వింటాయి నువ్వంటే వీటికి ప్రాణం. నువ్వు నీటి వీపు మీద చెయ్యి పెట్టి చూద్దాం. వీటి పరుగు ఆపడం ఆ బ్రహ్మదేవుడి తరం కూడా కాదు. అయినా బావ ఉంటే మాత్రం, నువ్వే కదా వీటి వ్యవహారం చూసుకునేది. వీటికి నీళ్లు, అన్నీ నీ చేతి మీదుగానే కదా జరిగేది"...

"చూద్దాం. తమ్ముడూ... వీలైతే..."

**000**

రత్నం రాత్రంతా ఆలోచించింది. ఒక నిర్ణయానికి వ' ది. ఎడ్ల పందేల పోటీలో ; ) పాల్గొనాలి. రాజయ్య పట్నంలో ఉంటేనేం, తన ప్రయత్నం తను చేయాలి. రామలక్ష్మణులు తన కోహినూరు వజ్రాలు. వాటికి తిరుగుండదు. కాని వాటిని పోటీకి తయారుచేయడానికి, హైదరాబాద్‌కు తీసుకెళ్లడానికి కనీసం చేతిలో పదివేల రూపాయలైనా కావాలి. వీటికి బలమైన ఆహారం పెట్టాలి. ఎండుగడ్డి, పచ్చగడ్డి పెడితే సరిపోతుందా ఏంటి? జొన్నలు, సెనగలు, రాగులే కాకుండా పాలు, తేనె కూడా పట్టాలి. మంచి బెల్లం, *ఖర్జూరం తినిపించాలి.* పదిరోజుల కొకసారి పశువుల డాక్టరుకి చూపించాలి. అవసరం అవుతే రోజూ మర్దనా చేయించాలి. అప్పుడే పోటీకి తయారవుతాయి. వెనకపడిపోవు. రత్నం ఆలోచనలు ఎటో వెళ్లిపోయాయి. ఆ అమ్మాయి ఒక నిశ్చయానికి ఇక దాన్ని మార్చుకొనే ఉద్దేశం లేదు.

రత్నం ఏదో ఆలోచిస్తోంది. ఇంతలో ఎరువుల కొట్టు దగ్గర నుంచి కబురొచ్చింది, రమ్మంటున్నారని.

రత్నం వెంటనే బయలు దేరింది. ఎందుకో అనుకుంటూ.

**000**

ఎరువుల కొట్టు యజమాని సాంబయ్య వ్యాపారమే కాకుండా వ్యవసాయం కూడా చేస్తాడు. ఆ ప్రాంతంలో డబ్బున్న ఆసామి. డబ్బు సంపాదించడమే అతని వృత్తి, ప్రవృత్తి కూడాను.

"రత్నం... రా!" అన్నాడు రత్నాన్ని చూడగానే.

రత్నం నిలబడే వుంది.

"రాజయ్య ఎప్పుడు వస్తాడు?"

"రెండు నెలలు పట్టొచ్చు బాబూ."

"అం ఏం లేదు. కొద్ది డబ్బు అవసరం పడింది. బాకీ ఏమైనా జమ కడతాడేమో నని..."

రత్నం గుండెల్లో రాయి పడింది. "ఇప్పుడెల్లాగ బాబూ! ఇంకో రెండు నెల లాగితే పంట చేతికొస్తుంది. ఎంతో కొంత ముందు మీ బాకీ తీర్చేస్తాడు. తాను కూడా పట్నం నుంచి డబ్బు తెస్తాడు. అయినా. మీరు ఆరు నెలల వరకూ గడువు ఇచ్చారు కదా! ఆ లోగా తప్పక తీర్చేస్తాం..."

"ఇంక ఆగలేను రత్నం. బాకీ రెండు సంవత్సరాలుగా అల్లాగే ఉంది. పైగా మీరు బ్యాంకులోనూ డబ్బు కట్టాలి కదా. ఒకేసారి అంత డబ్బు ఎల్లా వస్తుంది? ఏదైనా అమ్మితే గాని..."

"రాజయ్య ఇక్కడ లేడు కదయ్యా! మీరు ఇచ్చిన గడువు కాలం ఇంకా వుంది కదా!"

"నేను నిన్న పట్నంలో రాజయ్యను కలిశాను. నాతో మునసబుగారు కూడా ఉన్నారు. ఎద్దుల్ని అమ్మేసి నా బాకీ జమ కట్టేయని రాజయ్య చెప్పాడు. మునసబు గారు నీ ఎద్దుల జత కొంటారట. పదివేలు పైనే ఇస్తారు. నా బాకీ తీరిపోగా నీకు చేతిలో వందో, రెండొందలో మిగులు తాయి. రాజయ్య మాటా పోదు. అప్పూ తీరిపోతుంది."

అప్పుడే వచ్చిన మునసబు కూడా విషయం అదే అన్నట్లు తల వూపాడు.

"ఇవిగో రత్నమ్మా! పదివేలూ ఇచ్చాను. నువ్వు ఒప్పుకుంటే నీ సమస్య తీరుతుంది'" మునసబు పదివేలు బల్ల మీద పెట్టాడు.

రత్నం నిర్ఘాంతపోయింది. తన ప్రాణానికి ప్రాణంగా చూసుకునే రామలక్ష్మణులను రాజయ్య దగ్గర నుండి స్వాధీనపరచుకోవా లని వీళ్ల ప్రయత్నం. ఎటువంటి ఆలోచన పుట్టింది ఈ పెద్దలకు? దుక్కిటెద్దులను అమ్మివేయమని రాజయ్య మీద ఎంత వొత్తిడి తెచ్చారో? రత్నం మనసులో ఆలోచనలు చెలరేగాయి.

"వద్దు బాబూ. రాజయ్య ఆందోళన నాకు అర్థమైంది. మీ అప్పు ఒకటి-రెండు రోజులలో తీర్చివేస్తా. ఎద్దులను మాత్రం అమ్మను. నన్ను క్షమించండి. అవంటే రాజయ్యకు ప్రాణం..." రత్నం ఇంటి దారి పట్టింది.

"ఇవిగో రత్నమ్మా! పదివేలూ ఇచ్చాను. నువ్వు ఒప్పుకుంటే నీ సమస్య తీరుతుంది'" మునసబు పదివేలు బల్ల మీద పెట్టాడు. రత్నం నిర్ఘాంతపోయింది. తన ప్రాణానికి ప్రాణంగా చూసుకునే రామలక్ష్మణులను రాజయ్య దగ్గర నుండి స్వాధీనపరచుకోవా లని వీళ్ల ప్రయత్నం. ఎటువంటి ఆలోచన పుట్టింది ఈ పెద్దలకు? దుక్కిటెద్దులను అమ్మివేయమని రాజయ్య మీద ఎంత వొత్తిడి తెచ్చారో? రత్నం మనసులో ఆలోచనలు చెలరేగాయి.

**000**

మరుసటి రోజు రత్నం బ్యాంకుకి వెళ్లింది.

"మేనేజరు అడిగారు. ఏం కావాలమ్మా?"

"బాబుగారూ. నేను రాజయ్య భార్యని. నాకు బంగారం మీద అప్పు కావాలి. మీరు దయ చేస్తే..."

"బంగారు మీద అప్పు ఈయడానికి కేమమ్మా, ఇస్తాను. కాని మీ ఆయన పంట లోనూ..."

"రాజయ్య పట్నం వెళ్లాడు బాబూ-రెండు నెలల్లో వస్తాడు. అక్కడ మేస్త్రీగా పని చేస్తున్నాడు. ఈ రెండు నెలల్లో పంట కూడా చేతికి వస్తుంది. పంట మీద చేసిన అప్పు పూర్తిగా తీర్చేస్తా. మీరు ఇచ్చిన వ్యవధి లోనూ. ఈ లోగా కాస్త డబ్బు అవసరం వచ్చింది. అందుకని..."

మేనేజరు ఏమీ మాట్లాడలేదు.

"వస్తువులేవీ?" బంగారం తూకం వేసే ఆచారి అడిగాడు.

రత్నం రెండు గాజులు, రెండు శతమానాలూ కొంగున ఉన్నవి తీసి, బల్ల మీద పెట్టింది.

"మాంగల్యాలా?" మేనేజరు ఆశ్చర్య పోయాడు.

"అవును బాబూ. అవసరం అటువంటిది. రాజయ్య మాట పోకూడదు కదా! అయినా ఇవి నా మెడలో ఉండే మంగళసూత్రాలు. బయటకు తీస్తే బంగారమే. ఆ కనక దుర్గమ్మ దయ వుంటే నాకే కీడూ రాదు." పమిట చాటు నుంచి మెడలో పచ్చని దారానికి వేలాడుతున్న రెండు పసుపు కొమ్ముల్ని కళ్లకు అద్దుకొంది రత్నం. ఆమె కంఠం గద్గదమైంది.

మేనేజరు, ఆచారీ విహ్వలులయ్యారు. ఏం మాట్లాడలేకపోయారు.

**000**

బ్యాంకులో బంగారం వస్తువుల మీ లోను తీసుకుని ఎరువుల కొట్లో అప్పు తీర్చి వేసింది రత్నం. చేతిలో మిగిలి డబ్బుతో రామలక్ష్మణులకు అవసరమై దాణా కొంత కొని నిలవ చేసింది.

ఆమెకు అర్థమైంది. "ఊర్లో ఉన్న పెద్ద కొంత మంది రామలక్ష్మణులను కొ పోటీలో పాల్గొనాలని ఆశపడ్డారు. పోటీ ఎద్దుల్ని ఎల్లాగైనా స్వంత

చేసుకోడానికి, తనపైనా, రాజయ్యపైనా ఒత్తిడి తెచ్చారు. తాను వాళ్ల పన్నిన వలలో చిక్కుకోలేదు. ఇక తాను పోటీలో పాల్గొని బహుమతి గెల్చుకోవాలి. రాజయ్య పరువు నిలపాలి. ఈ మూగ జీవాలే తనకు అండ... ఈ ఆలోచనలలో రత్నం సతమతమైపోతోంది.

000

రోజులు గడుస్తున్నాయి. రాజయ్య పట్నంలో పనుల ఒత్తిడిలో పడిపోయాడు. గ్రామం రాలేదు.

రత్నం రామలక్ష్మణులను పోటీకి తయారు చేస్తోంది. వాటికి నియమితవేళలకు దాణా తినిపిస్తోంది. బలం కలిగించే నేపియర్ గడ్డి, మంచి బెల్లం స్వయంగా పెడుతోంది. రెండు పూటలూ వాటి ఒళ్లంతా తానే కడుగుతుంది. మాలిషు కూడా చేస్తుంది. వారాని కొకసారి పశువుల వైద్యశాలకు తీసుకెళ్లి పరీక్షలు చేయిస్తోంది. ఎలాగైనా పోటీల్లో గెలవాలని ఆమె పట్టుదల.

రామలక్ష్మణులకు, రత్నం మనసు తెలిసిందేమో అన్నట్లు, రోజురోజుకీ ఆ రెండూ రత్నంపై అనురాగాన్ని కురిపిస్తున్నాయ్. ఆమె దాణా పెట్టినప్పుడు, లేపచ్చిక వాటి నోటికి అందిస్తున్నప్పుడూ, తమ ముట్టెలతో, నాలుకతో ఆమె చేతులు స్పృశిస్తున్నాయ్. వాటికి అలవాటైన ఆమె చేతి గాజుల స్పర్శ, సవ్వడి వీటి కోసం తపించిపోతున్నాయా అన్నట్లు ప్రవర్తిస్తున్నాయ్.

“తనపై వీటికి ఇంత ప్రేమా?” రత్నం ఆశ్చర్యపోతోంది.

బండికి ఎద్దులు కట్టి రహదారి మీద ఉదయం, సాయంకాలం వేగంగా తోలుతుంది స్వయంగా. ఒక్కొక్కప్పుడు బండలకు కట్టి లాగిస్తుంది. ఏడుకొండలు, రత్నానికి సహాయంగా ఉంటాడు. రామలక్ష్మణులు కూడా ఏ మాత్రం వెనక తీయకుండా, ఏడుకొండలు ఈల వేసిన వెంటనే ముందుకు ఉరుకుతున్నాయి.

“అక్కా! పోటీకి ఇంకా వారం రోజులు మాత్రమే టైం ఉంది. నాకేదో భయంతో ఉంది. మైసూరు నుండి, గుజరాతు నుండి, బీహారు నుండి కూడా వస్తాయట. మనం ఆగగలమా?”

“ఏం భయం లేదు కొండలూ. రామలక్ష్మణులు ఇంతకు మునుపు కూడా పోటీల్లో పాల్గొన్నాయి. తప్పకుండా మనకు గెలుపు లభిస్తుంది. అది నా

ఇంతలో ఎక్కడి నుంచో ఊడిపడ్డాడు. రాజయ్య. అతని మొహంలో ఆనందం నాట్యం చేస్తోంది. “మంచి పనిచేశావు రత్నం!” అంటూ రామలక్ష్మణుల మీద ప్రేమతో చేయి వేసి, నిమిరాడు. రాజయ్య చేతి స్పర్శ తగిలిన వెంటనే వాటి మెడలోని మువ్వలు ఘల్లుఘల్లుమన్నాయి. “బావా నువ్వు వచ్చేశావు. ఇంక మాకు దిగులేంటి? అక్కకు కొండంత బలం వచ్చేసింది” ఏడుకొండలు ఏదేదో అంటున్నాడు. “మైసూరు నుండి అమృతమహల్, జెర్సీ, బ్రౌన్ స్విస్, బీహార్ నుంచి బాచూర్, ఇంకా గుజరాత్ నుండి గిర్ ఎద్దులు, కాంగ్రెజ్ ఇంకా సింధీ... ఏవేవో వచ్చా యట.... నాకేదో భయంగా ఉంది బావా...”

నమ్మకం. ఏ మంటార్రా మీరు?” సుతారంగా వాటి వీపుల మీద చెయ్యి వేసి రాస్తుంది రత్నం.

000

రావలసిన రోజు రానే వచ్చింది. ఆ రోజే పోటీ. ఉదయానికే పోటీ పందెంలో పాల్గొనే ఎద్దుల జంటలూ, వాటి యజమానులు మైదానం దగ్గరకు వచ్చేశారు. దాదాపు ఏభై జతల ఎద్దు. కాడికి కట్టిన ప్రతి జత వెనకాల పగ్గాలు పట్టుకొని యజమాని, లేక పోతే పోటీలో పాల్గొనే వ్యక్తి నిలబడ్డాడు. ఎద్దులు లాగవలసిన బరువును వాటి కాడికి గట్టిగా కట్టారు నిర్వాహకులు.

ఏడుకొండలు, రత్నం, రామలక్ష్మణులను తీసుకొని తమ స్థానంలో నిలబడ్డారు.

ఇంతలో ఎక్కడి నుంచో ఊడిపడ్డాడు. రాజయ్య. అతని మొహంలో ఆనందం నాట్యం చేస్తోంది. “మంచి పనిచేశావు రత్నం!” అంటూ రామలక్ష్మణుల మీద ప్రేమతో చేయి వేసి, నిమిరాడు. రాజయ్య చేతి స్పర్శ తగిలిన వెంటనే వాటి మెడలోని మువ్వలు ఘల్లుఘల్లుమన్నాయి.

“బావా నువ్వు వచ్చేశావు. ఇంక మాకు దిగులేంటి? అక్కకు కొండంత బలం వచ్చేసింది” ఏడుకొండలు ఏదేదో అంటున్నాడు.

“మైసూరు నుండి అమృతమహల్, జెర్సీ, బ్రౌన్ స్విస్, బీహార్ నుంచి బాచూర్, ఇంకా గుజరాత్ నుండి గిర్ ఎద్దులు, కాంగ్రెజ్ ఇంకా సింధీ... ఏవేవో వచ్చా యట.... నాకేదో భయంగా ఉంది బావా...”

“ఏం పరవాలేదు కొండలూ-నా రామలక్ష్మణులకు సాటెవరు?” అన్నాడు రాజయ్య.

000

పోటీ ప్రారంభమైంది, ప్రేక్షకుల హర్షధ్వానాల మధ్య.

మైదానం చూసేందుకు ఒక యుద్ధభూమిలా ఉంది... అనేకప్రాంతాల నుండి వచ్చిన పోటీ ఎద్దులతో, వాటి అలంకారాలతో, వాటి యజమానుల కేకలతోనూ అరుపులతోనూ.

పోటీ నిర్వాహకుడు ‘ఢంకా’ మ్రోగించాడు. పందెం ప్రారంభమైంది. ఎక్కడ చూసినా అరుపులు, కేకలూ-

ఇరవై టన్నుల బరువుని వెయ్యి గజాల దూరం పన్నెండు నిముషాలలో లాగేశాయి రామలక్ష్మణులు. పోటీలో ప్రథమస్థానాన్ని గెలుచుకున్నాయి.

000

గ్రామం, రామలక్ష్మణులకు, రాజయ్యకు, రత్నానికి ఘనస్వాగతం పలికింది.

“తన కష్టకాలంలో కూడా రామలక్ష్మణులను అమ్మివేయకుండా సాకినవాడు రాజయ్య. సాటి మనుష్యులలో ఒక్కొక్కప్పుడు ప్రేమాభిమానాలు నశించినా, స్వార్థం పెరిగిపోయినా, నోరు లేని జీవాలు వాటిని కన్నబిడ్డల వలె సాకిన యజమాని ఋణం తప్పక తీర్చుకుంటాయి-అని రామలక్ష్మణులు నిరూపించారు” గ్రామం అంతా గొప్పగా చెప్పుకున్నారు, ఆ సాటిలేని బాంధవ్యం గురించి.

000

ఆ రోజు పౌర్ణమి. చంద్రుని వెండికాంతులు భూమి మీద అక్షయంగా కురుస్తున్నాయి.

“ఈ సారి పంట కూడా బాగా పండింది. నీ శ్రమ ఫలించింది. పోటీలో బహుమతి లభించింది. అంతా మన అదృష్టం!” రత్నం చేతికి బ్యాంకు నుండి విడిపించిన గాజులు తొడుగుతుగూ అన్నాడు రాజయ్య.

“నా శ్రమ ఏమి వుంది? ప్రకృతి దయ చూసింది. ప్రేమించిన మూగజీవాలు వాటి మాట నిలుపుకున్నా యి. అంతా ఆ దుర్గమ్మ చలవ!” అంది రత్నం, రాజయ్య చేయి గట్టిగా పట్టుకొని.